కవిగారికి విరాళం

దీపక్
సాహితీస్రవంతి

"నన్న తెలుగుదేశం రచయితలకి ప్రసిద్ధి- పోతన, శ్రీనాథ, త్యాగయ్య ఎంత మంది కవులు పుట్టారో! ఎంతకీర్తి గడించారో అదంతా మీకు తెల్సున్నదేగా! చూడండి! గడచిపోయిన యుగములనాటి చరిత్ర తిరిగి సృష్టింప కవియె సమర్థుడగును!" అన్నారు జాషువాగారు. కవులు మన సంస్కృతికి పునాది వేసినారు, అటువంటి వారినిమనం చులకనభావంతో చూస్తున్నాము. ఎన్ని ఉత్కృష్ట గ్రంథాలు ప్రజా బాహుళ్యానికి అందకుండా శిథిలమయి ఉన్నాయో! మనఆంధ్రుడు దానిని రచించాడే దానినిమనం చూస్తూఊరుకోవడమే! రాగాపోగా ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే మొన్న చనిపోయిన కవిగారు మన గ్రామవాసులే కదా! (కొంచెం ఖద్దరులాంచ్చి సవరించుకుంటూ...) ఆయన ఎల్లాంటి ఉత్కృష్టగ్రంథాలు రచించారో! అవన్ని నాకు చూపించారు అమ్మయ్యో! అంతటిగ్రంథాలు ప్రచురించ బడకుండా ఉన్నాయిదా అని నేను ఆ గ్రంథాలు మన గ్రామంలో ప్రచురించడానికి, మొన్న ఎసెంబ్లీకి వెళ్ళినప్పుడు ఇచ్చి వచ్చాను! అంతా నేనుచెయ్యడం కష్టం! కనుక మీరుకూడా దీనికి సహాయం చేసి మనకవిగారి కావ్యాలు ప్రజాబాహుళ్యానికి అందేలాచేసి ఆయనఆత్మకి శాంతి కలిగిస్తారని తలుస్తున్నా!" ఆయన లెక్చరయి పోయింది- ఆముందర (అంటే ప్లాట్‌ఫారంమీద ఉన్న) ఖద్దరా సామీ లందరూ బాగుంది—బాగుందన్నారు, లెక్చరరు రంగారావుగారు-

ఇంకొకొందరు దేశసేవకులు లెక్చర్లిచ్చారు.

"ఇంతకీ ఎవరయ్యాఆకవిగారు ."అన్నారు అమాయిక బీద ప్రజనీకం-

"కూర్చోవయ్యా కూర్చో! రామాయణంలో పిడకలవేటలా ఏమిటిది, చెప్పేదంతా విను— అన్నాడొక బొట్టు మీసాలాసామి-

అ—అ—లు రావు నువ్వూ అడగడమే?" అన్నాడు ఆముందరవాడిని సపోర్టుచేస్తూ ఇంకో లాంచ్చీదారు, లాంచీ ప్రొప్రైటరు-

"ఆయన కావ్యాలన్ని ప్రచురించడానికి సుమారు ఐదువేల రూపాయలు కావాలి- ఆయన పేరుమీదుగా ఇక్కడొక స్టేడియం కట్టిస్తే బాగుంటుంది- ఒకపుస్తక భాండాగారం ఒకటి ఓపెన్ చేయిద్దాం ఆయన పేరు మీదుగా .." అని తిరిగి లెక్చరిచ్చారు మొదటచెప్పిన ఆసామి రంగారావుగారు—

"సెహబాస్—" అన్నారు ఆయన ముఠా-

"వెయ్యి పుస్తకాలు అచ్చువేయించినా ఐదు వేలవదు- అదీకాక అచ్చు వేయించాక అవి అమ్ముతే డబ్బొస్తుంది కదా! అవన్నీ ఏంచేస్తారు బాబూ!" అని అడిగాడు ఒక బీదరైతు.

"తెలియకపోతే అడుగుకొని రాబాబూ ఏవరండీ ఆకవిగారు" అన్నాడు ఒక కొర్నికుడు-

"ఏరోజుకూలి ఆరోజు గంజికే సరిపోతుంది కదా మేమేమి ఇయ్యగలం బాబూ! అన్నాడు గొడ్డలి భుజాన్ని పెట్టుకొంటూ ఒక కూలివాడు.

"ఉత్తి — కమ్యూనిష్టులు లాగున్నారే" అన్నాడొక లాంచ్చీ-

కొంపతీసి కమ్యూనిష్టులని చంపించేస్తారేమోనని భయపడి ఊరుకుంది బీద ప్రజానీకం-

"మనకవిగారి కావ్యాలు అమ్ముతామా! సిగ్గు సిగ్గు—అవి ఊరికినే పంచిపెట్టాలి" అని వచ్చిండి సమాధానం-

"నాదొక వెయ్యిరూపాయిలు రాయించండి" అన్నారు ఒక ధనవంతులు-

'నాదొక అయిదువందలు' అని ఇంకొకగొంతుక-

చాలానే పోగడింది—అవన్ని లెఖ్ఖపెట్టుకొని జేబులో వేసుకున్నారు ట్రెజరరుగారు- (అందరికన్నా ముందరు లెక్కరిచ్చిన ఖద్దరులాల్చీ ఆసామి...)రంగారావుగారు-

* * *

సంవత్సరం గడచి పోయింది. ఒక్క పుస్తకం అచ్చు అయింది దానిలో వేలు వంద—ఖరీగు పదిరూపాయలు-

'బాబూ ఉత్తినే పంచిపెడతా మన్నారుగా' అనాడొక బీదరైతు-

'నువ్విచ్చిన రూపాయికి ఉత్తినే అన్నిపుస్తకాలు తీసుకుందామను కున్నావేగ?' అనిజవాబు

ట్రెజరరుగారి డాబా యింటిమీద మేడ లేచింది; కవిగారి గురించి ప్రస్తావనే లేదు-

* * *

ఆరోజున మీటింగు—అందరు వచ్చారు—పోలీసుల బందోబస్తు-

"ఆంధ్రులలో ఆదరాభిమానాలు నశించాయి తనసోదర ఆంధ్రుడు రచియించిన గ్రంథ ప్రచురణకి ఆంధ్రులు సహాయం చేయలేకపోతున్నారు అందుకనే ఆంధ్రరాష్ట్రం అంతరించింది. రోజు రోజు పనులు మానుకుని విశాఖపట్నానికి తిరిగితే వెయ్యి రూపాయలు రావడం బ్రహ్మాండమైంది- మా (లాల్చీ సంఘం. .) అత్యుత్తమ ఆశయాలు అడుగంటాయి- ఇంక ఎంతసేవ చేసినా ఆంధ్రులు పైకిరారు" అని ముగించారు. కరతాళ ధ్వనులు మిన్నంటాయి-

"అబద్ధం—అబద్ధం—ఇరువదిమంది వేలు పోగడ్డాయి, నాకు తెలుసు- మిగిలిన 24 వేలు ట్రెజరరుగారి ఇంట్లోకి వెళ్ళాయి- ట్రెజరరుగారి డాబా మేడయింది- ఇదంతా వీళ్లుచేసిన మోసం. ." ఇంకొకడో చెప్పబోతుంటాడు ఒక యువకుడు- గాంధీజీ ఆశయాలను తోవ తప్పకుండా నడిచేవాడు దబదబా నెత్తిమీద లాఠీలు పడ్డాయి-

* * *

తరువాత పేపరులో "దేశసేవకులు—రంగారావుగారి అపూర్వ సాహిత్యసేవ- ఆయనమీటింగులో కమ్యూనిస్టుల అల్లరి- సంఘర్షణలో ఒక కమ్యూనిస్టు మృతి" అని పడింది-

దేవాలయ

పరిశుభ్రతకు

శుభ్రతకు దైవత్వమునకు దగ్గర సంబంధము కలదు. ఆధారనియమాలతో శుభ్రంగా స్నానంచేయుటకు మనం పరిశుభ్రమైన సబ్బునే వాడవలెను అనిటాయిలెట్సుకు- వలెనే గోద్రెజ్ చందనసబ్బులోగూడ స్వచ్ఛమైన, మేలయిన మూలికా తైలములు, ఎసెన్సులు వాడబడినవి- ఏవిధమగుజంతుక్రొవ్వుకలియలేదు- గోద్రెజ్ చందనసబ్బు స్వచ్ఛమైన మైసూరు చందన తైలంతో తయారు చేయబడినది- అది హాయిని గొల్పు, చల్లని సువాసనగల నురుగును పుట్టించును- ఈమూలికా తైలములనురుగు రోమకూపములను శుభ్రపర్చి చర్మమును నునుపుగా జేయును- చల్లదనం చేకూర్చును- గోద్రెజ్ వెజిటబుల్ చందనసబ్బు కంటె సాన్నములకు మంచిది వేరేకలదాయని మనలో ప్రశ్నించుకొని, నిష్పక్షపాతంగా నిర్ణయం చేస్తే [illegible]

Godrej Sandal

గోద్రెజ్ చాంద్ బ్రాండ్ శాండల్ (చందన) టాయిలెట్ (ముస్తాబు) సబ్బులు

ఇతర చందన సబ్బులకంటె ఎక్కువగను, మేలుగను యుండి తక్కువ ధరకు దొరుకు సబు

గోద్రెజ్	సోప్స్	లిమిటెడ్
మద్రాసు	164	బ్రాడ్వే
కొచ్చిన్	36 ,	కల్వతి